చంద్రబాబు అరెస్ట్ కక్షసాధింపు చర్యే: వీర్రాజు

విశాలాంధ్ర-గోపాలపురం: చంద్రబాబు నాయుడు ఎటువంటి నోటీసులు జారీ చేయకుండా, ఎఫ్ఐఆర్లో పేరు లేకుండా, అరెస్టు చేయడం కక్ష సాధింపు చర్యలు అని బీజేపీ జాతీయ సభ్యుడు సోము వీర్రాజు అన్నారు. ఆదివారం మండల బీజేపీ అధ్యక్షుడు గల్లా శ్రీనివాస్ అధ్యక్షతన పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. మండల బీజేపీ ఆధ్వర్యంలో నా మట్టి నా దశం అనే కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథిగా విచ్చేసి బీజేపీ జాతీయ సభ్యుడు సోము వీర్రాజు మాట్లాడారు. నా దేశం నా మట్టి లో భాగంగా మట్టిని తీసుకువెళ్లి అయోధ్య రామ మందిరానికి మట్టిని తీసుకువెళమని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పూర్వీకులు ఆస్తి వెలకట్టలేనిది

విశాలాంధ్ర-రాజానగరం: ఆరోగ్య సూత్రాలు పాటిం చేందుకు మన పూర్వీకులు అందించిన ఆస్తి వెలకట్ట లేనిదనీ డాక్టర్ వినయ్ సుంకర ఫౌండేషన్ చైర్మన్ సుంకర వెంకటేశ్వరరావు అన్నారు. మండలంలోని కొత్త వెలుగుబంధ గ్రామంలో సుంకర ఫౌండేషన్ ఆధ్వర్యంలో కౌమార దశ బాలికలకు, యువతులకు ఆరోగ్యం, పరిశుభ్రతలపై ఆదివారం అవగాహన కల్పించారు. దీన్లో భాగంగా ఆయన మాట్లాడుతూ ఎప్పట నుంచో వస్తున్న ఆరోగ్య రహస్యాలను పాటిస్తూ, ఆరోగ్యంగా జీవించేవారని, వారి జీవన విధానాన్ని అనుసరించాలని కోరారు. వైద్యులు డాక్టర్ హేమ నళిని మాట్లాడుతూ కౌమార దశ బాలికలు పాటించవలసిన వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్య జాగ్రత్తలు, పౌష్టికాహారం గురుంచి వివరించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పిడుగు పడి ఇల్లు ధ్వంసం

విశాలాంధ్ర-దేవరపల్లి: దేవరపల్లి మండలం రామన్నపాలెంలో ఆది వారం తెల్లవారుజామున పిడుగు పడి జొన్నకూటి సుబ్బారావు ఇల్లు ధ్వంసం అయింది జరిగిన సం ఘటన గూర్చి తెలిసిన ఎమ్మెల్యే తలారి వెంకట్రావు వెంటనే రామన్నపాలెం చేరుకుని జొన్నకూటి సుబ్బారావు కుటుంబ సభ్యుల పరామర్శించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుబ్బారావు కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా అన్ని విధాల ఆదుకుంటామని అన్నారు ఈ సందర్భంగా తక్షణ సహాయం క్రింద 5000 నగదు 20 కిలోల బియ్యం నిత్యవసర వస్తువులుఎమ్మెల్యే తలారి అందజేశారు ఎమ్మెల్యే వెంట సర్పంచ్ కూచిపూడి బుల్లారావు ఎంపిటిసి సత్తి జగదీశ్వర్ రెడ్డి వైసీపీ నాయకులు కూచిపూడి వెంకటేశ్వర్లు వీఆర్ఏ అనిత ఆర్ఐ వెంకటేశ్వరరావు గ్రామ కార్యదర్శి రవి కిషోర్ రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా రామారావు సంతాప సభ

విశాలాంధ్ర-ఉప్పలగుప్తం: ఉప్పలగుప్తం మండలం గ్రామ కమిటీ అధ్యక్షుడు నిమ్మకాయల రామారావు (రాంబాబు)సంతాప సభ పెదగాడవల్లిలో ఆయన నివాసం వద్ద ఘనంగా జరిగింది. పలు గ్రామాలు నుంచి వేలాది మంది ప్రజలు హాజరయ్యారు. రామారావు మృతి తమను కలచివేసిందని అని పలువురు ప్రజాప్రతి నిధులు, ఉద్యోగ సంఘ నాయకులు తమ ఆవేదన వ్యక్తంచేశారు. మాజీ హోంమంత్రి నిమ్మకాయల చినరాజప్ప, రవాణా శాఖ మంత్రి పినిపె విశ్వరూప్, ఎంపీ చింతా అనురాధ, రాష్ట్ర హస్తకళా చైర్ పర్సన్ కుడపూడి సత్య శైలజ భరత్, రాష్ట్ర రెవెన్యూ చైర్మన్ వాసా దివాకర్, మాజీ ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనంద రావు, బందారు సత్యనంద రావు, కిమ్స్ ఛైర్మన్ కె చైతన్య రాజు, ఎండి రవికిరణ్ వర్మ, కాపుమిత్ర ఎడిటర్ బందారు రామ్మోహ నరావు, మాజి జెడ్పి ఛైర్మన్ నామన రాంబాబు తదితరులు వెంకటేశ్వరరావును పరామర్శించి సంతాపం తెలిపారు.

రూ.5.98కోట్లతో అభివృద్ధి పనులు

విశాలాంధ్ర-ఆలమూరు: ప్రజలకు ప్రాథమిక అవస రాలైన విద్య వైద్య సౌక ర్యాలను మెరుగ్గా అందిం చేందుకు ముఖ్యమంత్రి జగన్ నిరంతరం కృషి చేస్తున్నారని మంత్రి కారు మూరి నాగేశ్వరరావు అన్నారు. కొత్తపేట నియోజక వర్గం ఆలమూరులో రూ.5.98 కోట్లతో సమూలంగా రూపురేఖలు మార్చి తీర్చిదిద్దిన 30 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ను ఆదివారం మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు, ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి ప్రారంభించారు. వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజా ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నేషనల్ కరాటే పోటీల్లో తూర్పుగోదావరి ప్రతిభ

విశాలాంధ్ర-సామర్లకోట: విశాఖపట్టణం స్వర్ణ భారతి స్టేడియంలో ఈనెల 2, 3 తేదీల్లో జరిగిన జాతీయ స్థాయి కరాటే పోటీల్లో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాకు చెందిన కరాటే టీంకు "మొదటి నేషనల్ ఓవరాల్ ఛాంపియన్షిప్" లభించింది. ఈ మేరకు సామర్లకోట లయన్స్ క్లబ్ భవనంలో విద్యార్థులను, కరాటే కోచ్ డి శంకర్రావులను అభినందించే కార్యక్రమం ఆదివారం నిర్వహిం చారు. పతకాలు సాధించిన విద్యార్థులకు లయన్స్ క్లబ్ నాయకుల చేతుల మీదుగా పతకాలు, సర్టిఫికెట్లను అందజేసి అభినందించారు. లైన్స్ క్లబ్ జిల్లా మొదటి వైస్ గవర్నర్ ఈదల ఈశ్వర్ కుమార్, క్లబ్ జిల్లా చైర్మన్ చిత్తులూరి వీర్రాజు (రాజా), క్లబ్ అధ్యక్షులు కానుబోయిన విజయకృష్ణ, క్లబ్ కార్యదర్శి ఎస్ఆర్ వైవిఆర్ఎల్ ప్రసాద్, కోశాధికారి బడుగు సీతారామరాజు (బాబీ), నాయకులు ఎం శివ నాగ కృష్ణ, డాక్టర్గొరకపూడి చిన్నయ్య దొర పాల్గొన్నారు.

పరుపుల అందజేత

విశాలాంధ్ర-కాకినాడ: స్థానిక రోటరీ క్లబ్ ఆఫ్ కాకినాడ వారి ఆధ్వర్యంలో సోషల్ వెల్ఫేర్ కాలేజీలో గర్ల్స్ హాస్టల్లో విద్యార్థినులకు రోటరీ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఆర్వి సుబ్బారావు చేతుల మీదుగా పరుపులను అందజేశారు. ఈ సదర్భంగా రోటరీ క్లబ్ కార్యవర్గ సభ్యులు గవర్నర్ సుబ్బారావు అభినందించారు. ఈ విధమైన కార్యక్రమాలు మరిన్ని చేపట్టి మనలను పొందాలని ఆయన ఆకాంక్షించారు. రోటరీ ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్లు ఎల్ సత్యనారాయణ, టిక్కు శ్యామ్, పార్టీ బండ్ల శివన్నారాయణ, రోటరీ క్లబ్ అధ్యక్షులు గోపు కాశీ విశ్వనాథ్, సెక్రటరీ అరిగెల వెంకటేశ్వరరావు, బాబి, డాక్టర్ వై కళ్యాణ్ చక్రవర్తి, ఎస్కె అహ్మద్, పోలిశెట్టి ఈశ్వరరావు, తడాల వరప్రసాద్, సురభి శారద తదితరులు పాల్గొన్నారు.

సూర్యారావు మరణం పార్టీకి తీరని లోటు

విశాలాంధ్ర-రాజమహేంద్రవరం: సీపీఐ సీనియర్ నాయకులు కామ్రేడ్ పిచ్చుక సూర్యారావు (88) కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం తుది శ్వాస విడిచారు. ఆయనకు ఇద్దరు కుమారుడు, ముగ్గురు కుమార్తెలు. విషయం తెలుసుకున్న సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, తూర్పుగోదావరి జిల్లా కార్యదర్శి తాటిపాక మధు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా సీపీఐ కార్యదర్శి కామ్రేడ్ కే సత్తిబాబు, సీపీఐ సీనియర్ నాయకులు సి స్టాలిన్, జిల్లా కార్యవర్గ సభ్యులు పి రాము, జి రవికుమార్, జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు చల్లా రవికుమార్, సీపీఎం జిల్లా నాయకులు దువ్వ శేష బాబ్జి, నూకల బలరాం, కోనసీమ జిల్లా ప్రజానాట్యమండలి కన్వీనర్ వీ శామ్యూల్, ప్రజా సంఘాల నాయకులు జెవిస్ రాజు, పి రవికుమార్, కె సత్యనారాయణ, పార్టీ కార్యకర్తలు, అభిమానులు, బంధుమిత్రులు సూర్యారావు మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించినారు.

చంద్రబాబు అరెస్టుకు నిరసనగా రిలే దీక్షలు

విశాలాంధ్ర-జగ్గంపేట: చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా టీడీపీ శ్రేణులు ఆదివారం నిరసన దీక్ష చేపట్టారు. టీడీపీ నాయకులు ఎస్వీఎస్ అప్పలరాజు, కోర్పు లచ్చయ్య దొర, వీరం రెడ్డి కాశి బాబు, కొత్త కొండబాబు, పోతుల మోహన్ రావు, తదితర నియోజకవర్గంలోని నాయకులు పాల్గొన్నారు.

గోకవరం: కామరాజుపేటలో టీడీపీ రైతు రాష్ట్ర ఉపాధ్యక్షులు అడపా భరత్ బాబు ఆధ్వర్యంలో ఆదివారం టీడీపీ నాయకులు కార్యకర్తలు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు.

కొవ్వూరు: చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ కొవ్వూరు ద్విసభ్యకమిటీ సభ్యులు జొన్నలగడ్డ చౌదరి, కంటమని రామకృష్ణుడు ఆధ్వర్యంలో చేపట్టిన సామూహిక రిలే దీక్షను కొవ్వూరు పోలీసులు భగ్నం చేశారు. నాయకులు కార్యకర్తలతో పార్టీ ఆఫీస్ నుంచి బయలుదేరిన తెదేపా నాయకులు కొవ్వూరు బస్టాండ్ సెంటర్లో నిరాహార దీక్షచేయడానికి నిర్ణయించారు. సీఐ జగదీష్ బాబు ఆధ్వర్యంలో పోలీసులు నాయకులను కార్యకర్తలను అదుపులోకి తీసుకున్నారు.

దేవరపల్లి: చంద్రబాబు అక్రమ అరెస్టు అప్రజాసామ్యమని గోపాలపురం మాజీ ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వర అన్నారు. చంద్రబాబు అరెస్టు నిరసనగా ముప్పడి వెంకటేశ్వరావు క్యాంపు కార్యాలయం వద్ద నిరసన దీక్ష చేపట్టారు. రెండో రోజు కూడా పోలీసుల హౌస్ అరెస్ట్ చేశారు. ముప్పిడి వెంకటేశ్వర క్యాంప్ కార్యాలయ వద్ద టీడీపీ నేతలు, కార్యకర్తలు నిరసన దీక్ష చేపట్టి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

టీడీపీ సీనియర్ నాయకులు కొయ్యలమూడి చినబాబు, సుంకర దుర్గారావు, గద్దె సుబ్రమణ్యం, యాగంటి సాయిబాబు, నందిగం రాజు, పిచికల చంద్ర, జి జేష్ట వెంకటేశ్వరావు, ఇమ్మని సూరిబాబు, గంటా బాబ్జి, చదలవాడ ప్రసాద్, మేన్ని సుధాకర్, కె రవికుమార్, చింతాల దాసు, మల్లెల వెంకటేశ్వరరావు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఉండ్రాజవరం: చంద్రబాబుకు సంఘీభావంగా మండలంలోని వేలివెన్నులో నిడదవోలు మాజీ ఎమ్మెల్యే బూరుగుపల్లి శేషారావు ఇంటి వద్ద, ఆయన ఆధ్వర్యంలో సామూహిక నిరాహార దీక్ష కార్యక్రమం నిర్వహించారు. శేషారావుతోపాటు, ఉండ్రాజవరం మండల టిడిపి అధ్యక్షులు సింహాద్రి రామకృష్ణ, పలువురు మహిళలు పాల్గొన్నారు.

రాజానగరం: చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ మండలంలోని టీడీపీ నాయకులు ఆదివారం సామూహిక నిరహార దీక్షలు చేపట్టారు. నియోజకవర్గ ఇంచార్జీ రాష్ట్ర కార్యదర్శి బొడ్డు వెంకటరమణ చౌదరి ఆదేశాల మేరకు మండల కేంద్రమైన రాజానగరంలోని సూర్యారావుపేటలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద నిరహార దీక్షలు చేపట్టారు. గంగిశెట్టి చంటిబాబు, కందుల బాబు రాయుడు, టీడీపీ నేతలు బచ్చు ప్రసాద్, వంక మల్లిఖార్జున స్వామి, కొల్లంరత్నం, బుడ్డిగా అప్పారావు, నూనె వెంకన్న, మద్దిరెడ్డి చిన్న వెంకటేశ్వరరావు, తోటకూర నాగేశ్వరరావు, కొనతం నరసింహారావు, చిట్టిప్రోలు పద్దరాజు, సొడసాని త్రిమూర్తులు, మునస శ్రీను, దొండపాటి లాజర్, ఖండవిల్లి లక్ష్మి, దాసరి శ్రీను, పాతురి సురేష్, సంగీత సత్యనారాయణ, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

సీతానగరం: చంద్రబాబు వెంటనే విడుదల చేయాలని దీక్షలు చేసిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు. మండల వ్యాప్తంగా రఘుదేవపురం, వెద్దుళ్ళపల్లి మొదలగు గ్రామాల్లో దీక్షలు చేపట్టారు. వలవల రాజా, కాండ్రు శ్రీనివాసరావు, అసేను బాబు, పోలిన కృష్ణా, చుండ్రు సత్య ప్రసాద్, కాండ్రు శేఖర్, కుళ్ళ శివ, సంగన చిన పోసియ్యా, మీరా షరీఫ్, వెంకన్న, చిట్టూరి రంగారావు, గుడపాటి శ్రీనివాస్ మొదలగు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాకినాడ సిటీ: చంద్రబాబు నాయుడుని అక్రమంగా అరెస్టు చేయడం ద్వారా జగన్ పతనం ప్రారంభమైందని కాకినాడ సిటీ నియోజకవర్గ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు పేర్కొన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్టుపై కొండబాబు ఆధ్వర్యంలో టీడీపీ కార్యాలయంలో నల్ల దుస్తులు ధరించి టీడీపీ శ్రేణులతో కలిసి సామూహిక నిరాహార దీక్ష కార్యక్రమం చేపట్టారు. ముందుగా జిల్లా పరిషత్ సెంటర్ నందు స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి చిక్కాల రామచంద్రరావు వనమాడి కొండబాబు పూలమాలలు వేసి నివాళులు అర్పించి అనంతరం కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంకు చేరుకుని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్ళులు అర్పించి దీక్ష చేపట్టారు. నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, గ్రంధి బాబ్జి, తుమ్మల రమేష్, నృసింహదేవర విశ్వనాథం, గదుల సాయిబాబా, బచ్చు శేఖర్, అమన్ జైన్, మల్లిపూడి నాగ దీపిక, చిక్కాల సత్యవతి, తుమ్మల సునీత, సీకోటి ఆపిలకొండ, ఎస్కె రహీమ్, ఎంఎ ఖాన్, ఎండి అన్సర్, దండిప్రోలు నాగబాబు, తాజుద్దీన్, మల్లాడి గంగాధర, చింతలపూడి రవి, గుజ్జు బాబు, నాగ కుమారి, గుజ్జు దుర్గ, రిక్కా లక్ష్మి, లక్ష్మి ప్రసన్న, కొల్లు కుమారి, తదితరులు పాల్గొన్నారు.

పిఠాపురం సిటీ : చంద్రబాబు అరెస్టు నిరసనగా పిఠాపురంలో టీడీపీ శ్రేణులు నిరసన తెలిపారు. టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, పిఠాపురం మాజీ ఎమ్మెల్యే వర్మ ఆధ్వర్యంలో, తెలుగు యువత నాయకుడు గిరీష్ వర్మ, తెలుగు యువత కార్యకర్తలు నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం చేపట్టారు. కోటగుమ్మం సెంటర్ వద్ద తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా పిఠాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ వైఆర్కె శ్రీనివాస్ నేతృత్వంలో పోలీసులు రంగ ప్రవేశం చేసి కార్యకర్తలను అరెస్టు చేశారు. పట్టణంలో మహారాజా వారి కోట ఆవరణలో గల తెలుగుదేశం పార్టీ కార్యాలయం చుట్టూ పోలీసులను మోహరించారు. పార్టీ కార్యాలయం నుండి ఎవరిని బయటికి రాకుండా పోలీసులు పహారా కాసారు. పిఠాపురం నియోజకవర్గంలో తెల్లవారుజాము నుండి తెలుగుదేశం పార్టీ నాయకులను, కార్యకర్తలను హౌస్ అరెస్టు చేశారు. ఈ నేపథ్యంలో ఏ సమయంలో.ఏమి జరుగుతుందో అని పిఠాపురం నియోజకవర్గంలో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. నాయకులు శ్రీవాత్సవాయి గిరీష్ వర్మ, అల్లుమల్లు విజయ్ కుమార్, కొండేపూడి ప్రకాష్, సకుమల్ల గంగాధర్ పాత్రికేయులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పై పోలీసులపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.

పిఠాపురం సిటీ: నారా చంద్రబాబునాయుడు ఎటువంటి అవినీతికి పాలు పడలేదని తెలుగుదేశం పార్టీకి ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక కుట్రపూరితంగా చంద్రబాబు నాయుడిని అరెస్టు చేశారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే వర్మ ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా మాజీ ఎమ్మెల్యే వర్మ ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు సామూహిక నిరాహార దీక్షలు చేపట్టారు. రాష్ట్ర తెలుగుదేశం అధ్యక్షుడు అచ్చన్నయుడు పిలుపు మేరకు ఈ దీక్షలు ప్రారంభించి, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సుమారు 5 గంటలకు తెలుగుదేశం నాయకులు సీఎం దిష్టి బొమ్మను దిక్షా శిబిరం వద్ద తగల బెట్టగా పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేశారు.

పి గన్నవరం: పి గన్నవరంలో చంద్రబాబు అరెస్టును ఖండిస్తూ టీడీపీ శ్రేణులు చేపడుతున్న నిరసన దీక్షలు ఆదివారం రెండవ రోజు కూడా కొనసాగాయి. ఈ మేరకు పి గన్నవరంలో మండల టీడీపీ అధ్యక్షుడు తోలేటి సత్తిబాబు ఆధ్వర్యంలో పి గన్నవరం నియోజకవర్గస్థాయిలో టిడిపి నాయకులు నిరాహార దీక్షలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టిడిపి కో కన్వీనర్ నామన రాంబాబు, డొక్కా నాథ్ బాబు, నియోజకవర్గంలోని మండలాల టిడిపి అధ్యక్షులు, కార్యదర్శులు, టిడిపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దేశంలోనే పెద్ద ఆర్థిక నేరస్తుడు చంద్రబాబు

విశాలాంధ్ర-అమలాపురం: చంద్రబాబు నాయుడు దేశంలోనే అతిపెద్ద ఆర్థిక నేరస్తుడని, ఆయన చేసిన స్కాములు ఆర్థిక నేరాలకు అతని జీవితకలమంతా శిక్షలు వేయాలని సీనియర్ న్యాయవాది ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారాయణరావు ఆరోపించారు. ఆదివారం ఆయన కార్యాలయంలో విలేకరలతో మాట్లాడారు. దివంగత ఎన్టీఆర్ శాపం తగిలిందిని ఆయన్ని ఎన్నో విధాలా హింసించి చంపిన పాపం చంద్రబాబుని వెంటాడుతుందన్నారు. ఎన్టీఆర్ శాపం తగిలి ఎందరో రోడ్ ప్రమాదాల్లో చనిపోయారని విమర్శించారు. ఎర్రం నాయుడు నుండి బాలయోగి వరకూ చంద్రబాబు వరకూ ఆయన ఉసురు తగిలిన వారే అన్నారు. చంద్రబాబు చెప్పినట్లు చేసి వారు ఆయన శాపనికి బలయ్యారని అన్నారు. వైసిపి నాయకులు, మట్టపర్తి నాగేందర్, కుడుపూడి త్రినాథ్ తదితరులు ఉన్నారు.

విశాలాంధ్ర గోదావరి జిల్లా
కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ

మట్టి వినాయక ప్రతిమల పంపిణీ

విశాలాంధ్ర-అనపర్తి: పర్యావరణ పరిరక్షణకు మట్టితో తయారు చేసిన వినాయక ప్రతిమలనే పూజించాలని స్థానిక సనాతన ధర్మ పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు రెడ్డి సురేష్ శర్మ అన్నారు. ఆదివారం మట్టితో చేసిన గణపతి ప్రతిమలను కర్రి సుధాకర్ రెడ్డి అలివేలు దంపతులు పంపిణీ చేశారు. పదేళ్లుగా మట్టి గణపతి ప్రతిమలను ఉచితంగా పంపిణీ చేస్తున్న రెడ్డి సురేష్ శర్మ, సమితి సభ్యులను అభినందించారు. అనంతరం సుధాకర్ రెడ్డి దంపతులను సమితి సభ్యులు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సతీష్, రెడ్డి రామ్మోహన్ రావు సర్వ లక్ష్మీ దంపతులు, లావణ్య, అన్నపూర్ణ, తనుజ, శశి, సౌజన్య పాల్గొన్నారు.

పందిరి రాట మహోత్సవం

విశాలాంధ్ర-అనపర్తి: రానున్న వినాయక చవితి పురస్కరించుకుని కుతుకులూరు బసివిరెడ్డి సెంటర్లో పందిరి రాట మహోత్సవం గొలుగూరి వీర్రెడ్డి దంపతుల చేతుల మీదుగా ఘనం జరిగింది. ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించి రాట వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హై స్కూల్ పేరెంట్స్ కమిటీ చైర్మన్ కొవ్వూరి కొండారెడ్డి, సంజీవ్ ఫ్రెండ్స్ సర్కిల్ కొవ్వూరి మురళి వెంకటకృష్ణారెడ్డి, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పడాల శ్రీనివాసరెడ్డి, గొలుగూరి సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మట్టిలో మాణిక్యం పుల్లా చంటియ్య



విశాలాంధ్ర-రాజమహేంద్రవరం రూరల్: నర్సరీరంగంలో అసమాన ప్రతిభా వంతుడు, కడియపులంక సత్యదేవ నర్సరీ అధినేత, కడియం నర్సరీ మ్యాన్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు పుల్లా చంటియ్య శనివారం చెన్నైలో గౌరవ డాక్టరేట్, భారత కళా రత్న అవార్డులను ఏకకాలంలో అందుకున్నారు. పెద్దగా చదువు కోకపోయినా నర్సంగంలో పీహెచ్డీ కంటే పెద్దగా అనుభవం సాధించిన ఆయన డాక్టరేట్ పొందడం నర్సరీ రంగంలోనే తొలి రికార్డుగా చెప్పవచ్చు. ఆయన కృషిని మెచ్చిన గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ ప్రతిష్టాత్మకమైన ఈ అవార్డులకు ఎంపిక చేసింది. యూనివర్సిటీ ప్రకటించిన బిజినెస్ పర్యావరణ పరిరక్షణలో భూమిక పోషించినందుకుగాను చంటియ్య ఈ అవార్డు అందుకున్నారు.

సీఐపై నల్లమిల్లి తీవ్ర ఆగ్రహం

విశాలాంధ్ర-అనపర్తి: రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఇంటి ఆవరణలో ఉన్న బాత్రూం వద్ద పోలీసులు కూర్చోవడంపై ఆయన తీవ్రంగా మండిపడ్డారు. ఆదివారం మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణా రెడ్డిని హౌస్ అరెస్ట్ చేసే వ్యవహారంలో భాగంగా పోలీసులు లోపలికి ప్రవేశిస్తుండగా అక్కడే ఉన్న సీఐ విప్పర్ల శ్రీనివాస్ను లోపలికి వచ్చే అధికారం మీకు ఎవరు ఇచ్చారు అంటూ నల్లమిల్లి ప్రశ్నించారు. మహిళలు బాత్రూంకు ఎలా వెళ్లాలని రామకృష్ణారెడ్డి పోలీసులపై విరుచుకుపడ్డారు. అనుమతి లేకుండా లోపలికి వస్తే ఊరుకునేది లేదని నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పోలీసులను తీవ్రంగా హెచ్చరించారు.

ఏపీజీఈఎఫ్ నిర్వహణ కార్యదర్శిగా కొండలరావు

విశాలాంధ్ర-గోపాలపురం: ప్రభు త్వ ఉద్యోగుల సంఘం తూర్పు గోదావరి జిల్లా కార్యనిర్వహణ కార్యదర్శిగా మోసాల కొండల రావు ఎంపికయ్యారు. దీనికి సం బంధించిన నియామక పత్రాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యో గుల సంఘం అధ్యక్షులు కాకర్ల వెంకటరామరెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు. తూర్పుగోదావరి జిల్లాలో జరిగిన సంఘ సమావేశంలో కొండలరావు నియామక పత్రాన్ని అందుకున్నారు. కొండలరావుకు పదవి రావడంపై గోపాలపురం ఏఎంసీ కార్యదర్శి సుబ్బరాజు, సహాయ కార్యదర్శి మోహన్రావు, సిబ్బంది, వివిధ శాఖల ఉద్యోగులు, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

బీపీటీలో టాపర్గా మృదుల

విశాలాంధ్ర-తాళ్లపూడి: పెద్దేవంలోని ఫిలదెల్ఫియ చర్చ్ ఫాథర్ వై.జి.రాజు, విజయలక్ష్మిల కుమార్తె మృదుల విజయవాడలోని డా.వైఎస్సార్ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ యూనివర్సిటీలో బ్యాచిలర్ ఆఫ్ ఫిజియోథెరపీలో యూనివర్సిటీ టాపర్గా నిలిచింది. ప్రెసిడెంట్ తిగిరిపల్లి వెంకట్రావు, వైస్ ప్రెసిడెంట్ తోట రామకృష్ణ మృదులను ఘనంగా సన్మానించారు. ఈ విషయాన్ని హోంమంత్రి తానేటి వనిత దృష్టికి తీసుకువెళ్లి ఇంకా పై చదువులకు సహాయం అందించేలా ఏర్పాటు చేస్తామని చెప్పారు. అనంతరం మృదులను ఆశీర్వదించారు. వార్డ్ మెంబర్లు మైలవరపు రాధాకృష్ణ, కొయ్య మంగ, పెదవేగి వీరమణి, నల్లాకుల వేణు గోపాలకృష్ణ, సచివాలయ కన్వీనర్ బట్టు సుబ్బారావు, తోట చంద్రయ్య, తిగిరిపల్లి సుబ్బారావు, బట్టు బాలాజీ, తాటిపాక వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

NOTICE
Before the Hon'ble Andhra Pradesh State Commission at Vijayawada
F.A.No.293 of 2023

Between
M/s. Kolors Healthcare Pvt. Ltd., & 2 Others - Appellants/Opposite Parties
AND
A.R. Dilli Kumar @ A. Dileep.
S/o. A. Sreerama Murthy Hindu, aged 38 years, Bank employee, R/o. 122-1-75. Katheru, Rajahmundry.
- Respondent/Complainant.

Please take notice that **M/s. Kolors Healthcare India Pvt. Ltd.,** file appeal against the Respondent/Complainant before the Andhra Pradesh State Commission and the matter has come up on **25-08-2023** and on the said date the Hon'ble Commission has permit us to issue a Paper Publication to the Respondent/Complainant. Please take the notice that the case is coming on **03-10-2023** for your appearance. You all are hereby called upon to appear by person or Counsel on the said date or else the matter will be decided in your absence.

// by order of the Hon'ble court//

P. Yasasvi, Advocate
503. Vamsee Estates,
Opp. Big Bazar,
Above Canara Bank,
Ameerpet, Hyderabad-500016.
Ph: 6309249555

NOTICE
Before the Hon'ble Andhra Pradesh State Commission at Vijayawada
F.A.No.292 of 2023

Between
M/s. Kolors Healthcare Pvt. Ltd., & Other - Appellants/Opposite Parties
AND
A. Sandhya, D/o. Appala Raju,
Aged about 29 years, R/o Brundhavan Apartments, Flat No.A-3, Lalacheruvu, Rajamahendravaram.
- Respondent/Complainant.

Please take notice that **M/s. Kolors Healthcare India Pvt. Ltd.,** file appeal against the Respondent/Complainant before the Andhra Pradesh State Commission and the matter has come up on **25-08-2023** and on the said date the Hon'ble Commission has permit us to issue a Paper Publication to the Respondent/Complainant. Please take the notice that the case is coming on **03-10-2023** for your appearance. You all are hereby called upon to appear by person or Counsel on the said date or else the matter will be decided in your absence.

// by order of the Hon'ble court//

P. Yasasvi, Advocate
503, Vamsee Estates,
Opp. Big Bazar,
Above Canara Bank,
Ameerpet, Hyderabad-500016.
Ph: 6309249555